PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 14-10-2025 | పేజీలు : 5 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక :41 | WWW.MEKARTHI DINAPATRIKA.COM




జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083


### ఇజ్రాయెల్ చట్టసభలో ట్రంప్ ప్రసంగం



## థాంక్యూ బీబీ.. గొప్పపని చేశావ్:

### తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్



హైదరాబాద్: తెలంగాణలో కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్‌కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశాడు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశాడు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు అబ్కారీ శాఖకే వెళ్తాయని..

## ఈ బాధను సీఎం అర్థం చేసుకోలేరు..

### అత్యాచార ఘటన వేళ దీదీపై విమర్శలు




పశ్చిమ బెంగాల్‌లో ఒడిశాకు చెందిన వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆ బాధ ఆమెకు ఏం అర్థమవుతోందని ఒడిశాకు చెందిన మహిళా నేతలు మండిపడ్డారు

"ఆమె మాట్లాడుతున్నది ఏదో మాట్లాడనివ్వండి. ఆ బాధ ఆమెకు అర్థం కాదు. ఆ విద్యార్థినికి మేం కౌన్సిలింగ్ ఇస్తాం. మహిళల భద్రతకు భరోసా ఇవ్వకుండా..

## రాహుల్ 'ఓటు చోరీ' వ్యాఖ్యలపై పిల్..

# తోసిపుచ్చిన సుప్రీం





- సుప్రీంకోర్టు తిరస్కరణ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపా, ఎన్నికల సంఘంపై చేసిన 'ఓటు చోరీ' ఆరోపణలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.
- ధర్మాసనం: జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది.
- ECI ని ఆశ్రయించాలని సూచన: ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ను ఆశ్రయించాలని ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది.
- కోర్టు వ్యాఖ్య: రాజకీయ అంశాలకు కోర్టులను వేదిక చేసుకోవద్దని, ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# సంక్షేమహాస్టళ్లకు సత్వర చికిత్స

- హాస్టల్ వ్యవస్థలో అకౌంటబిలిటీ రావాలి
- విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఫేస్ రికగ్నేషన్
- టెక్నాలజీ ద్వారా విద్యార్థులకు అందించే భోజనంపై క్వాలిటీ చెక్
- సంక్షేమహాస్టళ్ల పనితీరుపై అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష





రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారుల తో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు.

## ఐపిఎస్ అధికారి పూరన్ కుటుంబానికి భట్టి పరామర్శ

### కుటుంబానికి అండగా ఉంటామని హామీ



చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో భట్టి

## నా మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏం ఉంది..?: మంత్రి పొంగులేటి

- మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు.
- నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

- 21 వరకు నామినేషన్ల స్వీకరణ
- 22న నామినేషన్ల పరిశీలన
- 24న నామినేషన్ల ఉపసంహరణ గడువు




హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల పర్వం మొదలయ్యింది.

## మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశం: మహేశ్ కుమార్ గౌడ్



ఢిల్లీ: మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఇది తమ కుటుంబంలోని సమస్యని, తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. సమాచారలోపం వల్లే మంత్రుల మధ్య వివాదాలు తలెత్తాయన్నారు.

# ఓలా... మరమ్మత్తు మరీ డీలా...

- వినియోగదారుల గోల....
- భవిష్ అగర్వాల్ ఇది ఏలా....?

**హైదరాబాద్, అక్టోబర్ 13 (మేకర్తి దినపత్రిక):**
ఓలా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొన్న వినియోగదారుల కథలు, వెతలు అంతా ఇంతా కాదు, ఎందుకు కొన్నామా దేవుడా అని తలలు పట్టుకుని నరకాన్ని అనుభవిస్తున్నామంటున్నారు. చిన్న చిన్న మరమ్మత్తులకు సైతం రోజుల తరబడి జాప్యం చేస్తున్నారని, కొన్ని మరమ్మతులకు నెలల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, కంపెనీ వ్యవహరించే తీరుతో విసిగిపోతున్నామంటున్నారు. అవకాశం ఉంటే వాహనాలు తిరిగి తీసేసుకొని మా డబ్బుల్లో కొంతైనా తిరిగి ఇవ్వండి అంటూ కొందరు, వాహనాన్ని మీరే తీసుకుని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే చాలు అని మరికొందరు వినియోగదారులు తమ బాధను వెల్లపుచ్చుతున్నారు. కంపెనీని స్థాపించి, వాహనాల్లో కొత్త కొత్త మోడల్స్ తీసుకొస్తూ వాహనాల అమ్మకం పై మాత్రమే దృష్టి పెట్టి, లాభాలు గడిస్తున్న భవిష్ అగర్వాల్ వాహన లోపాలను సరి చేయడం, మరమ్మత్తుల నిర్వహణ పై మాత్రం దృష్టి పెట్టడం లేదని, వాహనదారులు విమర్శిస్తున్నారు. మొదట్లో వాహనాలని వినియోగదాలకు పరిచయం చేసే ముందు ఇంటి వద్దకే సర్వీస్ సౌలభ్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన భవిష్ అగర్వాల్ భవిష్యత్తు తాకిడి ని అంచనా వేయకుండా నే విఫలమయ్యారు. మాట ప్రకారం మొదటి సంవత్సరం మాత్రమే వినియోగదారుల ఇంటి వద్ద వాహన మరమ్మతులు నిర్వహించారు. తర్వాత కాలం నుండి ఆ పద్ధతిని మానుకొని వాహనాన్ని తమ యొక్క సర్వీస్ సెంటర్ కు తీసుకురావాలని నిబంధన విధించారు. లేదా వెహికల్ బ్రేక్ డౌన్




అయిన చోటు నుండి గ్యారేజ్ కి కంపెనీ వారు తీసుకు వెళ్లాలంటే సంవత్సర ప్యాకేజీ అంటూ షరతులతో కూడిన నిబంధనలను విధించారు. అలా డబ్బులు వసూలు చేసినా.. వినియోగదారులకు మాత్రం చుక్కల చూపిస్తున్నారు అంటూ ఆక్రోశిషిస్తున్నారు. ఆన్లైన్లో కంప్లైంట్ బుక్ చేస్తే సర్వీసస్ స్లాట్ నంబర్ ఇవ్వడానికి రోజుల సమయం తీసుకుంటున్నారని, తరువాత వెహికల్ ని గ్యారేజ్ కి తీసుకువెళ్లిన నెలల తరబడి మరమ్మతుకు సమయం తీసుకొని విసిగించుతున్నారని అంటున్నారు. హైదరాబాదు లాంటి మహా నగరాల్లో సైతం సర్వీస్ సెంటర్లు సరిపడా లేక ఉన్న సర్వీస్ సెంటర్ల లో విడిభాగాలు నిలువ లేవని, మెకానికుల కొరతతో, చిన్న చిన్న మరమ్మతులకు (రిపేర్లకు) వచ్చిన వందలకొద్దీ వాహనాలు నెలల తరబడి ఓలా సర్వీస్ సెంటర్లో వదిలివేసి వేచి చూడాల్సి వస్తుందంటున్నారు. ఇంటి వద్దకే సర్వీస్ ఉంటుంది కదా అన్న ఆలోచనతోనే వినియోగదారులు ఎక్కువగా ఈ వాహనాలని కొనడానికి ఇష్టపడ్డారు, కొన్నారు. కనీసం ఇంటి వద్ద సర్వీస్ ను తొలగించినా సర్వీస్ సెంటర్ లు అధికంగా తెరిచారా అంటే అదీ లేదు, హైదరాబాదు లాంటి మెట్రో నగరంలోనూ 15 కు మించి సర్వీస్ సెంటర్లు లేవు, ఉన్న సర్వీస్ సెంటర్ లలో విడిభాగాలు లేకపోవడం, మెకానికులు రిపేర్లు ఎక్కువగా చేయలేక వందల కొద్ది వాహనాలు ఓలా సర్వీస్ సెంటర్ లోనే పడి ఉంటున్నాయి. దీంతో వినియోగదారులకు మరీ విసుగు వచ్చి వాహనాన్ని కొన్నది సర్వీస్ సెంటర్ లో ఉంచడానికా, లేక మేము తిరగడానికి అంటూ గొడవలకు సైతం దిగుతున్నారు. కొన్ని కొన్ని రాష్ట్రాల లో అయితే ఓలా వెహికల్స్ తగలబెట్టిన సంఘటనలు ఉన్నాయి. ఓలా సర్వీస్ సెంటర్లలో కానీ షోరూంలలో కానీ వారి ఉద్యోగులు వినియోగదారులతో ప్రవర్తించే ప్రవర్తన కూడా సరిగా ఉండడం లేదని అంటున్నారు. వీటన్నింటి పై భవిష్యగర్వాల్ ఏమాత్రం దృష్టి సారించకుండా , తను లాభార్జనకు మాత్రమే ఆశిస్తున్నట్లుగా వెహికల్స్ ని మరిన్ని కొత్త మోడల్స్ తీఆకు వస్తూ దనార్జనతో స్వలాభం పొందుతున్నారని వినియోగదారులు నిక్కచ్చిగా చెబుతున్నారు. వినియోగదారులకు సర్వీస్ అందించే పరిస్థితి లేక, చేతకానప్పుడు సర్వీస్ సెంటర్లను థర్డ్ పార్టీ వారి కి ఇచ్చినా వినియోగదారులకు ఈ తిప్పలు ఉండవని అంటున్నారు. ఇప్పటికే భారత్ లో ఓలా డ్యామేజ్ అయిందని, ఇకనైనా సంస్థ వినియోగదారుల సమస్యల పై దృష్టి సారించాలని అంటున్నారు.




హయత్ నగర్ నుండి వచ్చిన సాయికుమార్ మాట్లాడుతూ వాహనం డిస్ప్లేలో సిస్టం ఇష్యూ అని చూపిస్తుందని, కస్టమర్ కేర్ లో స్లాట్ బుక్ చేస్తే 20 రోజులు పట్టిందని వాహనాన్ని గ్యారేజ్ కి తీసుకొస్తే మూడు నెలల సమయం పడుతుంది అని చెబుతున్నారనీ చెప్పారు. వాహనం కొని ఆరు నెలలు గడిచిందని, మూడు నాలుగు సార్లు రిపేర్ కు తీసుకువచ్చి విసిగిపోయానని, వాహనాన్ని ఫైనాన్స్ ఈఎంఐ పద్ధతిలో తీసుకున్నాను, డౌన్ పేమెంట్లు, ఈ ఎం ఐ లు అడగనని, వెహికల్ తిరిగి తీసుకొని ఫైనాన్స్ క్లోజ్ చేస్తే సరిపోతుందని అంటున్నారు.

మడికొండ నుండి వచ్చిన పవన్ తన వాహనాన్ని మరమ్మత్తుకై కస్టమర్ కేర్ లో కంప్లైంట్ చేయగా కంప్లైంట్ రిజిస్టర్ చేసుకుని అపాయింట్మెంట్ స్లాట్ ఇవ్వడానికి 15 రోజులు పట్టిందని, తర్వాత వాహనాన్ని తీసుకొస్తే సాఫ్ట్వేర్ ప్రాబ్లం అని, దాన్ని సరి చేయడానికి రెండు నెలలు సమయం పడుతుందని చెప్పారన్నారు.




యూనివర్సిటీ నుండి వచ్చిన మనోజ్ సాయి తన వాహనం బ్రేక్ పట్టేసిందని తీసుకువస్తే బ్రేక్ లివర్ పోయిందని, స్పేర్ పార్ట్స్ లేవని నాలుగు రోజుల తర్వాత వస్తుందని వెహికల్ ఉంచుకొని పంపించారని చెప్పారు. చిన్న పార్ట్ రెగ్యులర్గా ఉపయోగపడే బ్రేక్ లివర్ కూడా లేకపోతే ఇంకా సర్వీస్ సెంటర్లు ఎందుకని వాపోతున్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు.

ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....**

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని



పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న జిల్లా ఎస్పీ ప్రమాదంలో గాయడపడిన వ్యక్తి ని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు.

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**
రాజన్న జిల్లా సిరిసిల్ల పట్టణ పరిధిలోని బైపాస్ లో ప్రమాదం గాయాలతో పడి ఉన్న వ్యక్తిని అటు వైపు వెళు



_న్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ అట్టి వ్యక్తిని గమనించి తన వాహాన్ని అపి పైలెట్ వాహనంలో హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి సకాలంలో తరలించి వైద్యం అందేలా చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**- రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ గ్రౌండ్ లో జరిగిన**

**మేకార్తి దిన పత్రిక అక్టోబర్ ప్రతినిధి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి హాజరై ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు బీఆర్ఎస్ నాయకులు.

**కేటీఆర్ కామెంట్స్**
మీ కసి, పట్టుదల, తపన బీఆర్ఎస్ విజయానికి నాంది కావాలి మన రక్తంలోనే పోరాటం ఉంది... మొక్కవోని ధైర్యంతో ఉన్నాం మన కుటుంబంలో ఒకరు మాగంటి గోపీనాథ్ చిన్నవయసులోనే కన్నుమూయడం బాధాకరం ఆడబిడ్డలకు చిరు కానుకలు ఇస్తూ ఆదుకున్న మాగంటి గోపీనాథ్ ఆ కుటుంబానికి అండగా ఉన్నామని ధైర్యం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిదీ కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు...రేవంత్‌రెడ్డిని తెలుగు భాషలో తిట్టరాని తిట్లు తిడుతున్నారు ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి... గులాబీ జెండా రెపరెపలాడాలి కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి ప్రతి ఇంటికీ కాంగ్రెస్ బాకీ పడ్డ విషయాలను వివరించాలి నెలకు రూ. 2వేల చొప్పున వృద్ధులకు రూ. 48వేల రూపాయలు పెళ్లి అయిన కోటి 67వేల ఆడబిడ్డలకు తులం బంగారం రావాలి మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 40వేలు బాకీ ఉన్నారు బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా రావడం లేదు ఇవాళ ఉప ఎన్నికలు కారు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్నాయి కారు రావాలంటే మాగంటి సునీతా గోపీనాథ్ గెలవాలి 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు మోసపోయిన అన్నాచెల్లెళ్లు జూబ్లీహిల్స్ వైపే చూస్తున్నారు ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల అందరి చూపూ జూబ్లీహిల్స్ వైపే ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామని ఇంతవరకూ అతీగతీ లేదు అత్తలు, కోడళ్లు, ఆడపిల్లలు, గర్భిణిలు, బాలింతలను మోసం చేసింది కాంగ్రెస్ గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు ఇవ్వకుండా కేసీఆర్‌కు అండగా నిలిచారు కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోయింఌ్రు ప్రజలు ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా? ఎంతో మంది నిరుపేద, గరీబోళ్లను రోడ్లపైకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని.. నాకే వేస్తున్నారని రేవంత్ అనుకుంటాడు నెల రోజులు గట్టిగా కొట్లాడుదాం...గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని ఎక్కడా చూల్లేదు నీ గుడ్లు పీకి గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటాడు హామీలపై ప్రశ్నిస్తే లంకెబిందెలు ఉంటాయనుకున్నానని అంటాడు లంకెబిందెల కోసం ఎవరు తిరుగుతారో మీకు తెలుసు ఎన్నడూ ఇంత దివాళాకోరు మాటలు ఏ ముఖ్యమంత్రీ మాట్లాడలేదు అప్పు కోసం వెళితే దొంగలెక్క చూస్తున్నారని అంటున్నాడు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని చెబుతున్నాడు పోయినసారి అజారుద్దీన్ పోటీ చేశారు.. టికెట్ అడుగుతారని ఎమ్మెల్సీ ఇచ్చి కోర్టులో నిలబడదని తెలిసీ షేక్‌పేట్ వద్ద ఖబ్రస్థాన్‌కు జాగా ఇచ్చారు జూబ్లీహిల్స్‌లో కొట్టే దెబ్బకు ఢిల్లీలో అధిష్టానం అదిరిపడాలి కేసీఆర్ ఉన్నప్పుడు నల్లా బిల్లులు రాలేదని... కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారని అంటున్నారు ఒకే ఇంటిలో 43 దొంగ ఓట్లు రాయించింౘ్రు..మొత్తం కలిపి వేల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేయించింౘ్రు నెల రోజులపాటుఇంటింటికీ బాకీ కార్డు పట్టుకుని వెళ్లాలి దొంగ ఓట్లు పడకుండా అందరినీ ఓట్లు వేసేలా మోటివేట్ చేయాలి రాబోవు నెల రోజులపాటు కాంగ్రెస్‌పై వ్యతిరేకత పూర్తిస్థాయిలో.ఓట్ల రూపంలో పడాలని కోరుతున్నా.





# కొమురవెల్లి ఆలయ ఉద్యోగుల సన్నాహక సమావేశం

మేకార్తిదినపత్రిక అక్టోబర్ 13
కొమురవెల్లి ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.



రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాల అయిన యాదగిరిగుట్ట వేములవాడ భద్రాచలం కొండగట్టు కొమురవెల్లి బాసర ఆలయాల్లో పనిచేసే ఉద్యోగుల నూతన జేఏసీ ఏర్పాటు కొరకు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో సమావేశం ఏర్పాటు కొరకు కొమురవేల్లి ఆలయ ఉద్యోగుల సంఘం వారు సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జె ఏ సి కో చైర్మన్ రాష్ట్ర టీఎన్జీవో కార్యదర్శి ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ లతోపాటు దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు ,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్లు మధుకర్ ,లక్ష్మీరాజం నరసింహులు ప్లంబర్ విజయకుమార్ మధుసూదన్ శర్మ అర్చకులు భాస్కర్ ,చిన్న మల్లికార్జున్ ,రవి ,వినయ్ కుమార్ మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



భారతదేశ న్యాయవ్యవస్థ గౌరవానికి విరుద్ధంగా ప్రవర్తించిన న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన అప్రజాస్వామిక చర్యను ఖండిస్తూ, సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంద కుమార్ , ముక్కపల్లి రాజు జిల్లా అధ్యక్షుడు, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు పలువురు సభ్యులు అడిషనల్ కలెక్టర్ కి లేఖను సమర్పించారు. ఇటీవల సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్. గవాయ్ పై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది షూ విసిరే ప్రయత్నం చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఇది న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు, యువ నాయకులు మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ ఈ లేఖను స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మొక్కను నాటిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



మధుసూదన చారి మాట్లాడుతు పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. భావితరాలకు మొక్కల అవసరం ఎంతో ఉంది అన్నారు. మంచి ఆక్సీజన్, మంచి వాతావరణం రేపటి తరాలకు ఇవ్వాలంటే ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం ఒక మహా యజ్ఞం లా ముందుకు తీసుకెళ్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్,శుభప్రద్ పటేల్,ఉపేంద్ర చారి,మాజీ చైర్మన్ దుదిమెట్ల బాలరాజు, మాజీ చైర్మన్ సుమిత్ర తానోభా తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఎం.హరిత

**– ప్రజావాణికి 81 దరఖాస్తులు**

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 48, పంచాయితీ రాజ్ శాఖకు 11, ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4, సిరిసిల్ల మున్సిపాలిటీ, విద్యా శాఖకు 3 చొప్పున, పౌరసరఫరాలు, మత్స్య, వైద్యారోగ్య, రవాణా, సంక్షేమ, వేములవాడ మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య కు విన్నతి పత్రం అందజేత

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి సనాదుల వివేక్ (13) అనుమానాస్పద మరణంపై పారదర్శక విచారణ జరపాలని కోరుతూ,తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు SC/ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని హుస్నాబాద్ గురుకుల పాఠశాల వద్ద కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు మాట్లాడుతూ వివేక్ మరణం సాధారణ సంఘటన కాదు. అతని శరీరంపై గాయాలు కనిపించాయి. ఈ ఘటనలో నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ప్రాణ భద్రతను ప్రభుత్వమే నిర్ధారించాల్సిన బాధ్యత కలిగి ఉంది," అని తెలిపారు. నాయకులు గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆహార నాణ్యత, పర్యవేక్షణ వ్యవస్థల లోపాలు, సిబ్బంది కొరత వంటి అంశాలను వివరించారు. వారు ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ గురుకుల పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే, తల్లిదండ్రుల సంఘం మౌనం వీడదు. విద్యార్థుల ప్రాణాలను అప్రాధాన్యంగా చూడడాన్ని సహించం. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, పాదయాత్రలు చేపడతాం," అని స్పష్టం చేశారు. అదే విధంగా నాయకులు మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా,కుటుంబంలో ఒకరికి సొసైటీ తరఫున అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. SC/ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఈ విషయం పట్ల సీరియస్‌గా స్పందించి, ఈ కేసుపై పూర్తి నివేదిక కోరుతాను. ఇక పిమట విద్యార్థుల ప్రాణాలు పోయే పరిస్థితి రావద్దు. కమిషన్ స్థాయిలో పూర్తి స్థాయి విచారణ జరిపిస్తాము," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు,జిల్లా ప్రధాన కార్యదర్శి వంతడుపుల శ్యామ్ సుందర్. వంతడుపుల శ్రీనివాస్,హరికృష్ణ, గంగారపు చైతన్, స్థానిక హుస్నాబాద్ గురుకుల ప్రెసిడెంట్ కొంకట పరశు రాములు కాశపాక సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**– మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక అక్టోబర్
ముస్తాబాద్ ప్రతినిధి



బడుగు బలహీన వర్గాల బాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గాఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు ఇస్తానని మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వచ్చే వంద సంవత్సరాల వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దక్షిణ కాశీ వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి ఈనాడు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా ముందడుగులు వేస్తుంటే ఈ బీజేపీ ఓర్వకుండా అనవసర రాద్ధాంతం చేస్తుంది అన్నారు కేవలం మతం పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం ఇకనైనా మానుకోవాలి ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా. రాజన్న ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక్క రూపాయి తేవడం చాతకాదు కానీ ఆలయ అభివృద్ధిపై అబాండాలు వేస్తున్నారా మీరా నిజమైన హిందువులు? చిత్తశుద్ధితో శృంగేరి పీఠాధిపతులచే శాస్త్రబద్ధంగా ఆలయ అభివృద్ధిని చేపడుతున్న మేము కదా రా నిజమైన హిందువులం.. అని అన్నారు ఆలయ అభివృద్ధిలో భాగంగా పెద్ద పెద్ద పిల్లర్లు వేస్తారు కావున అక్కడ భక్తులకు ఇబ్బంది కలుగుతుంది అనే ఉద్దేశంతో రాజన్న గర్భగుడిలో ఏకాంత సేవలు జరుగుతూనే ఉంటాయి మరియు భక్తుల యొక్క మొక్కులు మరియు ఆర్జిత సేవలు భీమేశ్వరాలయంలో చేసుకోవచ్చు అని సకల సౌకర్యాలతో భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేశారు దానిని తప్పుపడుతూ వ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గుచేటు అన్నారు ఇంతకుమునుపే బిజెపి వాళ్లను ఆలయ అధికారులు ఆలయంలోకి తీసుకెళ్లి మరి రాజన్నకు అన్ని సేవలు యధాతధంగా నడుస్తున్నాయి అని చూపించి వారి యొక్క అన్ని సందేహాలను నివృత్తి చేసినా కూడా కేవలం రాజకీయ లబ్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు కనైనా ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రకటనలు మానుకోవాలి బండి సంజయ్ మీ హోదాకు తగ్గట్టు ప్రవర్తించండి అని హితవు పలికారు, ప్రజా ప్రభుత్వంపై ప్రజల నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎన్ని శాపనార్థాలు పెట్టిన అరిచి గోల పెట్టిన దేవుడు అన్ని గమనిస్తున్నాడు ధర్మం న్యాయం మావైపే ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**– సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి**

మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.



దిన దినం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా హమాలీ కార్మికుల వేతనాలు, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాడు మామూళ్లను పెంచాలని, హమాలీ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. చేర్యాల మండల సిఐటియు హమాలి కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం రేపాక కుమార్ అధ్యక్షతన స్థానిక వైశ్య భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాముని గోపాలస్వామి హాజరై మాట్లాడుతూ నేడు దేశ సంపదను సృష్టించడంలో ను, ప్రజల అన్ని అవసరాలకు సంబంధించిన వస్తువులను ఎగుమతి, దిగుమతి చేసే పనుల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న హమాలీ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వ గుర్తింపు లేక ప్రభుత్వం వీరిని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లారీ ఓనర్స్ యాజమాన్యం ద్వారా వీరికి లోడు చేసి తాడు కట్టడానికి ఇచ్చే వేతనం పెంచాలని ప్రభుత్వం హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, పని భద్రత, కనీస వేతనాలు, ప్రమాద బీమా, వయసు 55 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేక పెన్షన్ లాంటి అనేక సౌకర్యాలను కల్పించి హమాలీ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం చేర్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను వారి కార్యాలయానికి వెళ్ళి కలిసి బస్తాలు, తాడు మామూళ్లు పెంచాలని,మెమోరండం సమర్పించడం జరిగింది. రాబోయే రోజుల్లో హమాలీ కార్మికులు ఐక్యతతో సంఘటితమై తమ సమస్యల పరిష్కారానికి సిఐటియు నిర్వహించే పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అముదాల మల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో, ప్రజా సంఘాల నాయకులు బండకింది అరుణ్, సిఐటియు హమాలీ కార్మిక సంఘం మండల నాయకులు దప్పు కిషన్, ఎలుగు రవి, పిట్టల యాదయ్య, శ్రీరాముల మహిపాల్,సింగపాక బాలయ్య, గర్ల పెల్లి నరసింహులు, చెరువు సాయిలు, మేడిచెల్మి పరుశరాములు, ఏంటే నరసయ్య, గుజ్జుల కృష్ణారెడ్డి, అని ఆవుల కృష్ణమూర్తి, దేవులపల్లి రమేష్ ,నూకల శ్రీనివాస్, ఒగ్గు రాములు, ఏదుల చందు, బైర లింగం, వివిధ గ్రామాల హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల కోసం తెలంగాణ లేబర్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుంది.

**– టి ఎల్.యు రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్.**

మేకార్తి దినపత్రిక అక్టోబర్
కరీంనగర్ ప్రతినిధి



కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో కల్పించిన కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు బడా వ్యాపారులకు. కార్మిక చట్టాలను చుట్టాలుగా మలిచిన కేంద్ర ప్రభుత్వం.కార్మిక చట్టాలపై కార్మిక సంక్షేమంపై తెలంగాణ లేబర్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను తుంగలోతొక్కి. బడా వ్యాపారులకు కార్మిక చట్టాలను చుట్టాలుగా మనిషి కార్మికులకు అన్యాయం చేస్తున్నారుని మండిపడ్డారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను. ప్రభుత్వాలు అమలు చేయాల్సిన అవసరం ఉంది కానీ బడా వ్యాపారులకు అనుకూలంగా తాయారు చేసి కార్మికులకు అన్యాయం చేశాయని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆరోపించారు కార్మికుల సంక్షేమం కోసం. కార్మిక హక్కుల కోసం తెలంగాణ లేబర్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మిక చట్టాలను అమలు చేయాలని తెలంగాణ లేబర్ యూనియర్రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. తెలంగాణ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలు కార్మికులకు అమలయేదాకా కార్మికులను కలుపుకొని వారి సంక్షేమం కోసం పోరాటం చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్లు కుతాడి శివరాజ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ లేబర్ యూనియన్

# నాథూరామ్ గాడ్సే కేసు విని మహాత్మా నాథూరామ్ గాడ్సే కి ఉరిశిక్ష విధించిన న్యాయమూర్తి

**– పేరు జస్టిస్ జి డి ఖోస్లా. గాడ్సే ని ఉరితీసిన తరువాత, జస్టిస్ ఖోస్లా రాసిన పుస్తకం "**

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ ప్రతినిధి**

మర్డర్ ఆఫ్ మహాత్మా అండ్ హానరబుల్ కేసస్ ఫ్రమ్ ఎ జడ్జెస్ డైరీ"లో పేజీ నంబర్ 305–06లో ఇలా రాశారు :- "కోర్టులో గాడ్సే తన వాదనని ఐదుగంటల సుదీర్ఘ ప్రకటనగా వినిపించారు. దాని నిడివి 90 పేజీలు. గాడ్సే 5 గంటల పాటు నిరంతరంగా మాట్లాడటం చూసి శ్రోతలు ఆశ్చర్యపోయారు మరియు వారి దృష్టిని మళ్ళించలేకపోయారు. అతను మాట్లాడటం పూర్తయిన తరువాత కోర్టు హాల్ లో తీవ్రమైన నిశ్శబ్దం నెలకొంది. మహిళల కళ్ళలో కన్నీళ్లు వచ్చాయి, పురుషులు నోటికి రుమాలు అడ్డం పెట్టుకొని రోదిస్తున్నారు. నాకు సందేహం లేదు, ఆరోజు కోర్టు అటెండర్ లను, ఆడియన్స్ ను "జ్యూరీ" చేసి, గాడ్సేను జడ్జ్ చేయమని అడిగితే, వారు గాడ్సేను భారీ మెజారిటీతో 'నిర్దోషి'ని చేసేవారనేది నిస్సందేహం. గాడ్సే చెప్పిన మాట విని అతడిని ఉరిశిక్ష వేయాలని అనుకోలేదు కానీ ప్రభుత్వం మరియు పరిపాలన ఒత్తిడికి గురైపోయి నిస్సహాయుడిని అయ్యాను, గాడ్సేకి ఉరిశిక్ష వేసి నేను చేసిన "పాపం" నాకు తెలుసు. అందుకే నాకోసం యమరాజు దగ్గర ఒక భయంకరమైన "శిక్ష" వేచి ఉంది. "ఒక అమాయకుడిని "గొప్ప దేశభక్తుడిని" ఉరి తీయమని ఆదేశం ఇచ్చాను "దేవుడు నన్ను ఎన్నటికీ క్షమించడు". భారతదేశంలో సనాతనీల పట్ల కాంగ్రెస్ చేసే 'గొప్ప' 'సాధనలు', "చీకటి పనుల" గురించి "సనాతన ధర్మవలంబులందరికీ తెలుసు. అన్ని కులాల హిందువులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ సాధించిన "ప్రత్యేక విజయాలు" చూడండి గత 65 ఏళ్లలో కాంగ్రెస్ 'సనాతనహిందువుల' గురించి 'ఏమీ' చేయలేదు, కానీ... చాలా 'పని' చేసింది కేవలం తన ముస్లిం సోదరుల కొరకు మాత్రమే.. లైక్ :- పాకిస్థాన్ ఏర్పాటు.. "ముస్లిమ్స్ కొరకు మాత్రమే". బంగ్లాదేశ్ ఏర్పాటు – "ముస్లింలకు మాత్రమే"కాశ్మీర్ లో సెక్షన్ 370 అమలు – "ముస్లింలకు మాత్రమే". మైనారిటీ బిల్లు తయారు చేయబడింది – "ముస్లింలకు మాత్రమే". ముస్లిం పర్సనల్ లా బోర్డ్ తయారు చేశారు – "ముస్లింలకు మాత్రమే". మైనారిటీ మంత్రిత్వ శాఖ ఏర్పాటయింది, "ముస్లింలకు మాత్రమే". వక్ఫ్ బోర్డు "ముస్లిమ్స్ కొరకు మాత్రమే" తయారు చేయబడింది. మైనార్టీ యూనివర్సిటీ – "ఓన్లీ ఫర్ ముస్లిం మత ప్రాతిపదికన భారతదేశ విభజన మరియు పంపిణీ "ముస్లింలకు మాత్రమే". ముస్లింల కోసం తయారు చేసిన ప్రార్థనా స్థలాల చట్టం ! హిందూ దేవాలయాలను ప్రభుత్వాలు, ముస్లిమ్స్ మసీదులు మదరసాలు నడపాలని చట్టం చేశారు. లిముస్లింల కోసం ప్రభుత్వ సబ్సిడీ పై హజ్ యాత్ర ! ముస్లింల కోసం పార్లమెంట్ లో కమ్యూనిస్టుల ద్వారా హింస వ్యతిరేక బిల్లు. ఈ బిల్లు పాస్ అవకుండా బీజేపీ అడ్డుకుంది. ఈ దఫా కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును మరో రూపంలో తెచ్చింది. ఇది కూడా "ముస్లింలకు మాత్రమే". ఈ బిల్లు ఆమోదం పొందితే గనక, హిందువులను పూర్తిగా అంతం చేయడానికి "కేవలం 10 సంవత్సరాలు సరిపోతుంది. ఈ విషయమై ఎవరికైనా డౌట్ ఉంటే గూగుల్ లోకి వెళ్లి ఈ బిల్లు ప్రతులు చదవవచ్చు. మొత్తంగా ఈ దేశాన్ని పూర్తి "ఇస్లామిక్ దేశంగా" మార్చడానికి సైలెంట్ గా రంగం సిద్ధమైంది..హిందువులకి ఇవేవీ పట్టివు. వారికి కేవలం "రిజర్వేషన్"లు, సబ్సిడీలు, ఉచిత పథకాలు ఉంటే చాలు. "హిందూ సమాజం ఎప్పుడూ చెదిరిపోతూ, బతకడానికి పోరాడాలి". మరో వైపున జరుగుతున్న "గజ్వా-ఏ-హింద్" ఇస్లామీకరణ కుట్రను అర్థం చేసుకునే సమయం మరియు అవకాశం



లేకుండా ఉండాలి. పనిలో పనిగా హిందువులను రెండో స్థాయి పౌరుడిగా (సెకండ్ రాటి సిటిజన్) చేయడానికి – హిందూ కోడ్ బిల్లు తెచ్చింది ఖాన్ గ్రేస్ ! అది కూడా "ముస్లింల కోసమే కొన్నిసార్లు ఇలా పోస్ట్ చేయడం వృధా ప్రయడ అనిపిస్తుంది. మళ్ళీ అనుకుంటా... ఈ నిర్లక్ష్యపు, ఈ సెక్యులర్ పిచ్చి హిందువులలో ఒక్కరికైనా ఈ పోస్టు కళ్ళు తెరిపిస్తే చాలు అనే ఆశ పుడుతుంది. హిందూ ద్రోహులు, భారత దేశద్రోహులైన ఖాన్ గ్రేస్ పార్టీ గురించి ఒక్కరు అర్థం చేసుకున్నా నయమే కదా అనిపిస్తుంది. లోతైన గుంటలు తవ్వి సనాతన వాదులను సమాధి చేసే ఏర్పాట్లు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ గురించి ఒక్కరు కళ్ళు తెరచినా నయమే కదా అనిపిస్తుంది. ఆ ఆశే ఇలా పోస్టులు పెట్టడానికి ప్రేరణగా నిలుస్తోంది.

# కొడకండ్ల మండలంలో బీఆర్ఎస్ కు భారీ దెబ్బ 10 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక..

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 12 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

కొడకండ్ల మండలంలో కడగుట్టతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 10 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా హాజరై కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే మా పార్టీ లక్ష్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు. అని తెలిపారు..కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలు తెలిపారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న అనురాగం మాకు చాలా నచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ మాపై ఏ శ్రద్ధ చూపలేదు. అందుకే మేము బీఆర్ఎస్‌ను విడిచి, కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాం. ఈ



కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు,ధరావత్ సురేష్ నాయక్ మండల ముఖ్య నాయకులుకీసర సునీల్ రెడ్డి డైరెక్టర్ దేశ గాని నాగరాజు,బిక్షపతి,పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ జనగామ జిల్లా తుది సమావేశం విజయవంతం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13 జనగామ ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

టీపీసీసీ ఆదేశాల మేరకు, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో "సంఘటన్ సృజన్ అభియాన్" తుది దశ సమావేశం నేడు ఉషోదయ కన్వెన్షన్, పసరమడ్ల స్టేజ్‌లో విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు దేబాసిస్ పట్నాయక్ , టీపీసీసీ పరిశీలకులు ఎం.డి. అవేజ్ మరియు అరుణ్ హాజరై కార్యక్రమాన్ని సారథ్యం వహించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన నాయకులతో పరిశీలకులు ముఖాముఖి సమావేశమై వారి అభిప్రాయాలను సేకరించారు. సామాజిక సమతుల్యత, నాయకత్వ నిర్మాణం, పార్టీ బలోపేతం వంటి అంశాలపై సివిల్ సొసైటీ మరియు సామాజిక సంఘాల ప్రతినిధులతో విస్తృత చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, మాజీ చైర్మన్లు, మండల కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్

**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్బంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీగారు తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6 వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు



(డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు)

# హెూమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్**




**మేకార్తి దినపత్రిక అక్టోబర్ సిరిసిల్ల ప్రతినిధి**

జిల్లాలో హెూమ్ గార్డ్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన సుధాకర్ కుటుంబ సభ్యులకు ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో హెూమ్ గార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ. 15,000/- ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ గారు. ఈసందర్భంగా"పోలీసు శాఖ ఎల్లప్పుడూ తమ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌లో కామాంధుడు



హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందిపై అత్యాచారయత్నం కామాంధుడి బారి నుంచి తప్పించుకుని అధికారులకు ఫిర్యాదు సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు లైంగిక వేధింపులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు కలెక్టరేట్ ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ కొన్నేళ్లుగా కార్యాలయంలో పని చేసే మహిళా సిబ్బందిపై ఇర్ఫాన్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు

# చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి జైలు శిక్ష

కొత్తగూడెం ( )=చనిపోయిన చిరుత పులి గోర్లు తస్కరించిన వ్యక్తికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ, కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. సాయి శ్రీ సోమవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం...చంద్రుగొండ మండలం అబ్బుగూడెం



బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నంబర్ 35 (బి-2) ప్రాంతంలో 2016 జూలై 3న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. రమేష్‌బాబు వ్యక్తిగత సమాచారం ఆధారంగా తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి మృతదేహం కనబడింది. దానికి గోర్లు కోసి తీసుకెళ్లినట్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు సమీప ప్రాంతంలో వెతికినప్పుడు మరో చిరుత పులి కూడా మృతదేహంగా కనుగొన్నారు. ఈ ఘటనపై రామవరం రేంజ్ ఆఫీసర్ జి. మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో ముద్దాయిలు రెండు మేకలు కనబడకపోవడంతో అడవిలో వెతుకుతూ, చిరుత పులులు వాటిని చంపేశాయని భావించి, మోనోక్రోటోఫాస్ అనే విషమందును మేకలపై ప్రయోగించినట్లు తేలింది. ఆ మేకలను తిన్న రెండు చిరుత పులులు చనిపోయాయి. తదుపరి దర్యాప్తులో మొదటి చిరుత పులి యొక్క నాలుగు కాళ్ల గోర్లు మరకల లక్ష్మారెడ్డి వద్ద నుండి రికవరీ చేశారు. ఈ కేసులో అబ్బుగూడెం గ్రామానికి చెందిన భూష సత్యం, పోతిని మంగయ్య, బుస హనుమంతరావు, కర్రీ ఆశయ, మరకల లక్ష్మారెడ్డి, మిడియా లక్ష్మయ్యలపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో మిడియా లక్ష్మయ్య మరణించగా, మిగతా ఐదుగురిపై నేరం రుజువు కాలేదు. అయితే, మరకల లక్ష్మారెడ్డి నేరం చేసినట్లు రుజువడంతో ఆయనకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 25 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసులో ప్రాసిక్యూషన్ తరఫున నాగలక్ష్మి , విశ్వశాంతి లు వాదనలు వినిపించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ. ఆర్. ప్రభాకర్, కోర్టు లైజాన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కల్పనాలు సహకరించారు.

# హన్మకొండ కలెక్టరేట్‌లో మహిళా సిబ్బందిపై అత్యాచారయత్నం

**మేకార్తీ దినపత్రిక అక్టోబర్ 13 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

హనుమకొండ కలెక్టరేట్‌లోనే తోటి మహిళా సిబ్బందిపై అత్యాచారం చేసేందుకు ప్రయత్నించిన ఎస్టాబ్లిష్మెంట్ డిపార్ట్మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇర్ఫాన్ సోహెల్ నిందితుడి దాడి నుండి తప్పించుకొని సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు కలెక్టరేట్‌లోనే అత్యాచారయత్నానికి పాల్పడ్డాడంటే అతనికి పై స్థాయి అధికారుల అండదండలు ఉన్నాయని స్థానికుల ఆరోపణలు ఇర్ఫాన్ సోహెల్‌ను సస్పెండ్ చేసిన కలెక్టర్.. లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసిన పోలీసులు.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com